

మేడ్చల్: కార్మిక దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పారిశ్రామికవాడలో జెండాను ఆవిష్కరించిన బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్, పాల్గొన్న కంపెనీల కార్మిక సంఘాల నాయకులు



చర్లపల్లి: చర్లపల్లి పారిశ్రామికవాడలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాసులు, నర్సింగ్‌రావు, అశోక్, గణేశ్, సత్యనారాయణ, వెంకన్న, రవి, రవీందర్‌రెడ్డి, మణికంఠ, అదాము, సంతోష్, పాషా, శ్రీనివాస్, నగేశ్, కొండల్‌రెడ్డి తదితరులు



జవహర్‌నగర్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు

# కనీస వేతనాన్ని అమలు చేయాలి

- ఘనంగా కార్మిక దినోత్సవం
- పలు చోట్ల ఎరుపు జెండాల రెపరెపలు
- పాల్గొన్న కార్మికులు, కార్మిక సంఘాలు
- పలు చోట్ల బైక్ ర్యాలీలు

**జోన్‌బృందం:** మేడే సందర్భంగా ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి నియోజక వర్గాల్లో కార్మికులు కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. చర్లపల్లి, నాచారం, ఉప్పల్,మేడ్చల్ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులు జెండాలను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఆర్ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండాలను ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటారు. కార్మికుల కనీస వేతనాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత ఉండాలని, ఈఎస్ఐ పీఎఫ్, పెన్షన్‌లను వర్తింపజేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు.



పోచారం: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో జెండాను ఆవిష్కరిస్తున్న పారిశుధ్య కార్మికులు,నాయకులు



ఉప్పల్: నాచారంలో జెండా ఆవిష్కరణలో కార్మిక నేతలు



ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తదితరులు



మేడ్చల్ పారిశ్రామికవాడలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



మేడ్చల్ పట్టణంలో ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు యాదయ్య, సబిత



కాప్రా: పారిశుధ్య కార్మికుల సంఘం బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ పాల్గొన్న జి.కూర్మన్న, హమాలీశీను, పారిశుధ్యకార్మిక నేతలు








కీసరలో బీఎన్ఆర్‌కేఎస్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో మాట్లాడుతున్న కీసర మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త



మేడ్చల్ కలెక్టరేట్ : నాగారంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్మికులు



బోడుప్పల్: ఇందిరానగర్ కాలనీలో మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ మండల కార్యదర్శి కిషన్, కార్మికులు



చర్లపల్లి: మేడే సందర్భంగా ఈసీఐఎల్ ఆవరణలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ జెండా ఎగురవేసిన కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ కారదర్శి జోషి, నాయకులు ప్రవీణ్, శ్రీధర్, రాజశేఖర్, బాలకృష్ణ, పి.శ్రీధర్, వెంకటేశ్, ఆంజనేయులు, లక్ష్మి,కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు



శామీర్‌పేట: కార్మికుల దినోత్సవం సందర్భంగా మూడుచింతలపల్లిలో జెండా ఆవిష్కరణ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్‌లు జాము రవి, బాలరాజ్, కార్మికులు.



ఉప్పల్: నాచారంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక నేతలు ,కార్మికులు .



శామీర్‌పేట్: అలియాబాద్ సీఐటీయూ కార్యాలయం వద్ద మే డే కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శ్రీనాథ్ మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, సీఐటీయూ నాయకులు కిష్టప్ప, అశోక్, సుధాకర్, గోపాల్ గౌడ్.

## పీఏసీఎస్ చైర్మన్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**కీసర:** మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి సతీమణి రామిడి ప్రేమలత గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆమె మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురువారం నిర్వహించిన ఆమె అంత్యక్రియల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు మండలంలోనే కాకుండా మేడ్చల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నేతలతో పాటు పలు పార్టీల నేతలు అధిక సంఖ్యలో విచ్చేసి ఆమె మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు జయచంద్ర, ఈశ్వర్ తదితరులు



మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మున్సిపాలిటీలో మేడే సందర్భంగా కార్మికులకు అన్నదానం చేస్తున్న మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



కాప్రా: తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హెచ్‌బీకాలనీలో పాల్గొన్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, నాయకులు శంకర్‌రావు,అడ్డాయూనియన్ అధ్యక్షులు కే.స్వామిదాసు, యాకోబు, ఐలయ్య, పాల్గొన్నారు.

## 16లోపు సప్లిమెంటరీ ఫీజు చెల్లించాలి

**మేడ్చల్ కలెక్టరేట్, మే 1:** పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులు అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫీజును ఈ నెల 16వ తేదీ లోపు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. రీ వెరీఫికేషన్, రీ కౌంటింగ్‌కు మే 15 వరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

రీ కౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500 చొప్పున, రీ వెరీఫికేషన్‌కు సబ్జెక్ట్‌కు రూ. 1000 చొప్పున చెల్లించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, డీఈవో కార్యాలయంలో సమర్పించిన దరఖాస్తులు మాత్రమే ఆమోదం ఉంటుందని, నేరుగా ఎస్ఎస్‌సీ బోర్డుకు పంపితే ఆమోదింపబడవని ఆమె సూచించారు.

## కాటేపల్లి మృతులకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

**ఉప్పల్ ,మే 1:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఉన్న ప్రీమియర్ లీగ్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో భారీ పేలుడు సంభవించి మరణించిన కుటుంబాలకు ఒక్కొక్కరి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, హైకోర్టు మాజీ సహాయ ప్రభుత్వ న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బుగ్గ లింగ స్వామి పులిగిల్ల, బర్ల శ్రీకాంత్ కురుమ, కాచారం, శ్రీకాంత్‌ను గురువారం సంఘం నాయకులు జన్ని రఘు కురుమ, గొరిగే పెద్ద మల్లేష్ , ఐలయ్య కురుమ, గణేశ్‌తో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు.

## 6న తైబజార్ వేలం

**పోచారం,మే1:** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని తైబజార్ వేలం పాటలను ఈనెల 6న నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఇటీవల విలీనమైన గ్రామాలను కలుపుకొని మున్సిపాలిటీ అంతట ఈ వేలం పాటలు వర్తిస్తాయని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ.50,000 డిపాజిట్‌తో ఈనెల 5న సాయంత్రం 5గంటల్లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తును సమర్పించాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఈ వేలం పాటలో పాల్గొంటారని కమిషనర్ తెలిపారు.

## సీఎంఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

**మేడ్చల్, మే 1:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఈసీ కళాశాల అధ్యాపకురాలు ప్రశాంతికి డాక్టరేట్ లభించింది. జేఎన్‌టీయూహెచ్ సీఎస్ఈ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్న చంద్రమోహన్ పర్యవేక్షణలో ప్రశాంతి 'ఇన్నోవేటివ్ టెక్నిక్స్ ఫర్ ఎఫెక్టివ్ ప్రిడిక్షన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ డిఫీట్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన పత్రాలను ఆమోదించిన జేఎన్‌టీయూహెచ్ ఆమెకు పీహెచ్‌డీని ప్రదానం చేసింది. ప్రశాంతికి పీహెచ్‌డీ పట్టా లభించిన సందర్భంగా సీఎంఆర్ ఈసీ కళాశా కార్యదర్శి శ్రీశైలంరెడ్డి, వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఏఎస్‌రెడ్డి, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.



ప్రశాంతి

## వాతావరణ మార్పులపై నిరంతరం అధ్యయనం అవసరం

**చర్లపల్లి,మే1:** వాతావరణ మార్పులపై నిరంతరం అధ్యయనం అవసరమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రుక్మిణీ పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్, చక్రీపురంలోని చక్రీ విద్యానికేతన్ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదికి ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిబిరంలో ఆమె విద్యార్థులకు ఖగోల శాస్త్రంపై అవగా హన కల్పించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధి కారి పిట్టల నాగరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు తోట శ్రీనివాస్, కోశాధికారి జెన్ని, నాయకులు దుర్గాచారి, శారద, శివశంకర్‌రెడ్డి, తహిర్, కేసీఆర్.దాస్‌లతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ గుంతకు కంచె ఏర్పాటు

**జవహర్‌నగర్, మే 1:** క్వారీ గుంతలో ఎవరైనా ఈతకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధి మల్కారం క్వారీ గుంతతో సరదా కోసం యువకులు ఈతకు వస్తూ రెండు నెలల్లోనే నలుగురు యువకులు మృత్యువాత పడిన విషయం ప్రతి ఒక్కరిని కలిచివేసింది. జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య ఆధ్వర్యంలో గురువారం బాలాజీనగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామునాయక్ సమక్షంలో క్వారీ గుంత చుట్టూ ఫెన్సింగ్ వేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కా ర్యక్రమంలో పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

## దొంగకు రిమాండ్

**పీర్జాదిగూడ మే 1:** ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ...మేడిపల్లి వినాయకనగర్ కాలనీకి చెందిన బొడ్డు సాయి తేజ( 32) 2018లో పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన కేసులో జైలుకు వెళ్లిన సాయి తేజ బెయిల్‌పై వచ్చి ఈ మధ్య కాలంలో కోర్టుకు సరిగా హాజరుకానందున దీంతో కోర్టు వారెంట్ ఇవ్వగా తప్పించుకు తిరుగుతున్న సాయి తేజను గురువారం మేడిపల్లిలో అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**శామీర్‌పేట:** అలియాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాల అలియాబాద్ 2007–08 10వ తరగతి విద్యార్థులు గురువారం అలియాబాద్‌లో సమ్మేళనం నిర్వహించి గురువులను శాలువాతో సన్మానించిచిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.

## బాలుడి మృతదేహం లభ్యం

**శామీర్‌పేట, మే 1:** శామీర్‌పేట చెరువులో బాలుడి మృతదేహం లభ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సైనిక్‌పురికి చెందిన మోజేష్(7) సంవత్సరాలు. పుట్టుమూగ, ఆటిజం అనే వ్యాధి కారణంగా ఇతరులతో ఎక్కువగా కలువకుండా ఒంటరిగా ఉంటాడు. శామీర్‌పేట పెద్దమ్మ కాలనీలోని తన స్నేహితుడు అబ్రహం ఇంటికి వచ్చారు. ఆరుబయట ఆడుకుంటు మోజేష్ కనిపించకపోవడంతో పరిసరా ప్రాంతాలను వెతికారు. ఎంతకు కనిపించకపోవడంతో ఇంటికి పక్కనే ఉన్న చెరువులో చూడగా తెలియాడుతూ మిగతజీవిగా కనిపించాడు. వెంటనే మెడిసిటీ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చెరువు వద్దకు వెల్లడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఇంట్లో చోరీ..నగదు అపహరణ

**పోచారం,మే1:** బంధువుల ఇంటికి వెళ్ళివచ్చేసరికి ఇల్లు గుల్ల అయిన ఘటన పోచారం పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. పోచారం ఎస్ఐ శివకృష్ణ కథనం ప్రకారం.. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహకాలనీలో మాచర్ల నాగేశ్వరావు నివాసం ఉంటున్నాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 18న బంధువల ఇంటికి వెళ్లి గురువారం ఇంటికి వచ్చేసరికి ఇంటి డోర్లను పగులగొట్టి ఇంట్లోని ఉన్న రూ.50వేలను తీసుకొని వెళ్ళిపోయారు. బాధితుడు నాగేశ్వరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూళ్లు

**కాప్రా, మే 1:** కాప్రాసర్కిల్‌లో 2025–2026 సంవత్సరానికి సంబంధించి ఎర్లీబర్డ్ ఆస్తిపన్ను వసూళ్లు (ముందస్తు ఆస్తిపన్ను) రికార్డు స్థాయిలో జరిగాయి. బుధవారం రాత్రి వరకు ఆస్తిపన్ను కౌంటర్లు పనిచేయగా, జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్‌కు రూ.28.63 కోట్ల ఎర్లీబర్డ్ (ముందస్తు ఆస్తిపన్ను) చెల్లింపులు జరిగినట్టు సర్కిల్ రెవెన్యూ విభాగం అధికారులు తెలిపారు. గత ఏడాది ఎర్లీబర్డ్ కింద రూ.27.82కోట్ల ఆస్తిపన్ను వసూలు కాగా, ఈ ఏడాది అంతకంటే రూ.80.67లక్షలు అధికంగా రూ.28.63 కోట్ల ఆస్తిపన్ను వసూ లు కావడం విశేషం. అయితే అధికారులు నిర్ణయించిన లక్ష్యం రూ.33. 45కోట్లకు దాదాపు రూ.5కోట్లకు తక్కువగా ఈ ఆస్తిపన్ను వసూళ్లు జరిగాయి. మొత్తం 35,395 ఆస్తుల (అసెస్‌మెంట్ల) నుంచి ఎర్లీబర్డ్ ఆస్తిపన్ను చెల్లింపులు జరిగినట్టు అధికారులు తెలిపారు. సర్కిల్ అధికారులు, సిబ్బంది వివిధ ప్రభుత్వ కార్యకలాపాల్లో నిమగ్నమైనప్పటికీ ఎర్లీబర్డ్ ఆస్తిపన్ను వసూళ్లు గణనీయంగా జరగడం పట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.జగన్ సంతృప్తి వ్యక్తం చేశారు. 5శాతం రాయితీతో ముందస్తుగానే ఆస్తిపన్ను చెల్లించినవారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన కమిటీ ఎన్నిక

**కీసర, మే 1:** దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ కార్యవర్గాలను ఏర్పాటు చేసి బలోపేతం చేస్తామని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం కీసరదాయరలోని మల్లన్న గుడి వద్ద అంబేద్కర్ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కీసర గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కీసర గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శిగా తుడుం బాల్‌రాజ్, ఉపాధ్యక్షులుగా ఎంకిర్యాల నర్సింగ్‌రావు, పూండ్రు మల్లేశ్, కోశాధికారిగా కర్రె నర్సింగ్, సంయుక్త కార్యదర్శులుగా శీలం ఉపేందర్, తుడుం భరత్‌కుమార్, జాలిగం ప్రతాప్, చినింగని కిరణ్, మొరుగు వెంకటేశ్, మర్యాల నర్సింగ్, కంటోల్ల సదాశివలతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

**మల్కాజిగిరి,మే1:** ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అధికారులతో కలిసి రామాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రామారావు, యాదగిరి, ప్రేమ్ కుమార్, శరణగిరి, సాజిత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

General Public here by informed that my client Mahankali Balakrishna S/o. M. Ramulu, R/o. H.No.5-36, Buddha Nagar, Peerzadiguda, Medchal Malkajgiri District, entered into an Agreement of Sale to purchase the schedule property from its owner and possessor Sri N.Ram Prasad Reddy S/o. Late N.Venkat Reddy, R/o. H.No.5-28/3, Buddha Nagar, Peerzadiguda, Medchal Malkajgiri District, Rep. by his natural Mother Smt. Nageella Lalitha W/o. Late N.Venkat Reddy for valuable consideration and also paid considerable amount towards part sale consideration.

If any person[s] got any objections to the above sale transaction and got any right, title, prior agreement of sale, GPA and claims of whatsoever nature over the Schedule property, they may register their objections with supporting documents with the undersigned within [15] days from today, failing which my client will proceed to complete the sale transaction in respect of Schedule Property and thereafter any objection of whatsoever kind shall be treated as null and void.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Residential House No.5-30/1 (PTI No.1198002662), on Plot No.198 North Part, having total Plinth Area 5500 Sft., comprising G+2, admeasuring 200 Sq.Yds., or equivalent to 167.2 Sq.Mtrs., in Sy.Nos. 46, 47 & 48, situated at Peerzadiguda Village, Ghatkesar Mandal, Medchal Malkajgiri District, and bounded by:- NORTH: 30' Wide Road, SOUTH : Plot No.198 South Part, EAST : 40' Wide Road, WEST : Plot No.197

**MITTAPALLY SRINIVAS,** ADVOCATE
# 2-41, Chamber No. 205, Sai Nagar,
Chaitanyapuri, DILSHUKNAGAR,
HYDERABAD, TEL.NO: 8328586045
Date: -04-2025